క్లుప్తంగా

ఆలూర్‌లో హలాల్ నిషేధం



పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ మండల కేంద్రంలో హలాల్ నిషేధిస్తూ గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు సోమవారం తీర్మానం చేశారు. గ్రామంలో హిందూ దేవతల వద్ద హలాల్ నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వీడీసీ అధ్యక్షుడు బార్ల ముత్యంరెడ్డి తెలియజేశారు. అలాగే గ్రామంలో గంజాయి వినియోగించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామన్నారు. వీడీసీ సభ్యులు నవనీత్, సంతోష్, గంగా రెడ్డి, దుమ్మాజి శ్రీనివాస్, సుమన్, రాములు, జాన్, మల్లేష్, మగ్గిడి గంగా రెడ్డి, భాస్కర్, రాజేందర్, అశోక్, నాగేష్ పాల్గొన్నారు.

కబ్జా ప్రాంతాన్ని వెంటనే సర్వే చేయాలి



రుద్రూర్: మండలంలోని కొందాపూర్ శివారులోగల గైని గుట్ట సమీపంలో కబ్జాకు గురయిన ప్రాంతాన్ని సర్వే చేసి ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని కొందాపూర్ గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు సోమవారం తహసీల్ కార్యాలయానికి తరలివచ్చి ఆందోళన నిర్వహించారు. వారం రోజుల క్రితం కబ్జా విషయమై వినతిపత్రం అందచేసినప్పటికీ ఫలితం లేదని వాపోయారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవుతుంటే అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని, సర్వే చేయడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని నిరుపేదలకు పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు. త్వరగా సర్వే చేయిస్తామని తహసీల్దార్ హామీ ఇవ్వడంతో వారు శాంతించారు. గ్రామస్తులు బాలకృష్ణ, రాజయ్య, సాయిలు, పోశెట్టి పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి



రెంజల్(బోధన్): ధాన్యం, సోయా కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని ప్రగతిశీల రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు సోమవారం రెంజల్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కార్యాలయం సిబ్బందికి వినతిపత్రం అందించారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పుట్టి నాగన్న మాట్లాడుతూ.. రైతులు వరి కోతలు ప్రారంభించి 15 రోజులు గడుస్తున్నా.. ప్రభుత్వం ఇప్పటికీ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడంతో సరికాదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం వరికి బోనస్‌ను అందించాలని, సోయాలకు సైతం బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. నాయకులు ఒడ్డెన్న, రాజేశ్వర్, నసీర్, పెద్దులు, రాజేశ్వర్, పోశెట్టి, సుదర్శన్‌గౌడ్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న పట్టభద్రుల ఓటర్ల నమోదు



ఆర్మూర్‌టౌన్: పట్టణంలో బీజేపీ నాయకులు చేపట్టిన పట్టభద్రుల ఓటర్ల నమోదు కార్యక్రమం కొనసాగుతుంది. పట్టణంలోని 31వ వార్డులో సోమవారం జిల్లా అధికార ప్రతినిధి జెస్సుఅనిల్ కుమార్ అర్హులతో ఓటర్లుగా నమోదు చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని గెలిపించాలన్నారు. డిగ్రీ పూర్తి చేసిన ప్రతిఒక్కరూ పట్టభద్రుల ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. నాయకులు రాజ్‌కుమార్, దోండి ప్రకాష్, మిరియాల్కర్ కిరణ్, బట్టురాము తదితరులు పాల్గొన్నారు.

మోదీ పాలనలోనే దేశాభివృద్ధి




ఆర్మూర్‌టౌన్: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాలనలోనే దేశం అభివృద్ధిలో దూసుకుపోతుందని ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ అన్నారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్‌లో సోమవారం ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పార్టీ సభ్యత్వ నమోదును ప్రారంభించారు. ఆనంద్ మాట్లాడుతూ.. ప్రజలు బీజేపీని ఆదరించాలన్నారు. జిల్లా ఓబీసీ అధ్యక్షుడు యమాద్రి భాస్కర్, ఓబీసీ ఆర్మూర్ అసెంబ్లీ కన్వీనర్ వినోదకుమార్, పాలేపు రాజు, దుగ్గి విజయ్, కృష్ణగౌడ్, రాజ్‌కుమార్, రచ్చ సుదర్శన్ పాల్గొన్నారు.

శిథిలావస్థలో సహకార భవనం

- సావెల్‌లో యాభై ఏళ్ల క్రితం నిర్మాణం
- నూతన భవన నిర్మాణంపై పట్టింపులేని అధికారులు





సావెల్‌లో శిథిలావస్థకు చేరిన సహకార సంఘ భవనం.. పెచ్చులూడిన భవనం పైకప్పు

బాల్కొండ: మెండోరా మండలం సావెల్ సహకార సంఘం భవనం శిథిలావస్థకు చేరుకుంది. పైకప్పు పెచ్చులూడటంతోపాటు, గోడలకు పగుళ్ల రావడంతో సిబ్బంది బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వర్తించాల్సి వస్తోంది. అయినా అధికారులు తగిన చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని రైతులు వాపోతున్నారు.

1964లో సంఘం ఏర్పాటు..

సావెల్ సహకార సంఘం 1964 సంవత్సరంలో ఏర్పాటు చేశారు. అదే సంవత్సరం భవనం నిర్మించారు. ప్రస్తుతం యాభై ఏళ్లు గడిచినా ఇప్పటి వరకు ఎలాంటి మరమ్మతులు చేపట్టలేదు. దీంతో భవనం ఏ క్షణానా కూలుతుందోనని భయమేస్తుందని సిబ్బంది అంటున్నారు. పెచ్చులూడుతు మీద పడుతున్నాయని రైతులు సైతం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సావెల్ సహకార సంఘంలో 2018 వరకు మెండోరా, దూదిగాం, చాకీరాయల్, సోన్‌పేట్, సావెల్,బుస్సాపూర్, కోడిచర్ల గ్రామాలు ఉన్నాయి. కానీ 2018లో బుస్సాపూర్‌లో సహకార సంఘం ఏర్పాటు చేయడంతో సావెల్, మెండోరా, కోడిచర్ల, చాకీర్యాల్ గ్రామాలు మిగిలి ఉన్నాయి.

కనీస వసతులు కరువు..

సహకార సంఘంలో కనీస వసతులు కూడ లేవు. ఎరువులు నిల్వ చేయాలంటే వర్షం కురిస్తే ఊరుస్తుందనే భయం ఉంది. కార్యాలయంలో ఒక్క కంప్యూటర్ కూడ లేదు. ప్రస్తుతం అంతా ఆన్‌లైన వ్యవస్థ నడుస్తున్నా.. ఇక్కడ మాత్రం కంప్యూటర్ లేకపోవడంతో రైతుల రుణాలు కూడ అప్‌డేట్‌పై సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు సంఘంనకు నూతన భవనం నిర్మించి, కనీస వసతులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

కొత్త భవనం నిర్మించాలి..



సహకార సంఘానికి కొత్త భవనాన్ని నిర్మించాలి. అలాగే కనీస సౌకర్యాలు కల్పించాలి. సంఘంలో కంప్యూటర్ లేకపోవడంతో అప్పు కడుదామని వచ్చినా ఎన్‌వోసీ ఇచ్చే పరిస్థితి లేదు. అప్పులు కూడ తీసుకోవడం లేదు. తిరిగి ఇవ్వడం లేదు. ప్రభుత్వం పట్టించుకోని సౌకర్యాలను ఏర్పాటు చేయాలి.

– నరేందర్ రెడ్డి, రైతు, సావెల్

ఒక్కేసి పువ్వేసి చందమామ



మంగళ్‌పాడ్ గ్రామంలో బతుకమ్మలను నిమజ్జనానికి తీసుకెళ్తున్న మహిళలు

సాక్షి నెట్‌వర్క్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో బతుకమ్మ సంబురాలు అట్టహాసంగా కొనసాగుతున్నాయి. సోమవారం పలు గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు, యువతులు చేమంతి, బంతి, గునుక తీరొక్క పువ్వులతో బతుకమ్మను అందంగా పేర్చి పూజలు చేశారు. . ఇళ్ల ముందు, ప్రధాన వీధుల్లో, ఆలయాల వద్ద బతుకమ్మలను ఏర్పాటు చేసి వాటి చుట్టూ బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా ఆడారు. అనంతరం స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేశారు. అలాగే వెంట తెచ్చుకున్న సద్దులను ఆరగించి, తిరిగి ఇళ్లకు వెళ్లారు. పలు గ్రామాల్లో కోలాటమడుతూ బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేశారు.



బొప్పాపూర్‌లో..



రెంజల్‌లో..



చందూరులో బతుకమ్మ ఆడుతున్న మహిళలు





రుద్రూర్ మండల కేంద్రంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



కుర్నాపల్లిలో..



జానకంపేటలో..



మంగళ్‌పాడ్ గ్రామంలో..



నందిపేట మండల కేంద్రంలో..



పెగడపల్లి గ్రామంలో బతుకమ్మలతో మహిళలు, యువతులు



రుద్రూర్‌లో..

తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలి

ఆర్మూర్: మున్సిపల్ కార్మికులు తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని, ప్రజలు సైతం తడి, పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ రాజు సూచించారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని కోటార్మూర్‌లోగల డంపింగ్‌యార్డును సోమవారం ఆయన తనిఖీ చేశారు. కంపోస్టింగ్ షెడ్లో కంపోస్టింగ్ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. త్వరలో డీఆర్‌సీ కేంద్రం, బయోమైనింగ్ ప్రారంభిస్తామన్నారు. అధికారులు పూర్ణమౌళి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



కోటార్మూర్‌లోని డపింగ్‌యార్డును పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ రాజు

ట్రాన్స్‌ఫార్మర్ కాపర్‌వైర్ చోరీ



ఎడపల్లి(బోధన్): మండలంలోని దుబ్బతండా గ్రామ శివారులో ఆదివారం రాత్రి గుర్తుతెలియని దుండగులు ట్రాన్స్‌ఫార్మర్‌ను ధ్వంసం చేసి కాపర్ వైర్, ఆయిల్‌ను చోరీ చేశారని గ్రామస్తులు తెలిపారు. గ్రామానికి చెందిన రైతులు బీమ్లానాయక్, సురేష్, శ్రీనివాస్ పంటపొలంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను ధ్వంసం చేయడంతో వారు విద్యుత్‌శాఖ అధికారులతో పాటు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

సంక్షిప్తం

కఠిన చర్యలు తీసుకోవాలి



రుద్రూర్: మహ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముస్లింలు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం మండలంలో వారు దుకాణాల బంద్ పాటించారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై సాయన్నకు, తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ తారాబాయికి వినతి పత్రం అందచేశారు.

ఏసీపీకి వినతి పత్రం అందజేత



బోధన్‌టౌన్(బోధన్): మహ్మద్ ప్రవక్తపై స్వామి సరస్వతి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తు పట్టణంలో సోమవారం ముస్లింలు బంద్ పాటించారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్‌కలెక్టర్ వికాస్ మహతోకు, ఏసీపీ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందించారు.

బరిలో నిలిచిన అభ్యర్థులు వీరే..

బోధన్‌టౌన్(బోధన్): బోధన్ పట్టణ మహాలక్ష్మి ట్రస్ట్, పట్టణాభివృద్ధి నూతన కమిటీ కోసం ఎన్నికల నిర్వహిస్తున్న నేపథ్యంలో బరిలో నిలిచిన అభ్యర్థులను ఎన్నికల కమిటీ ప్రతినిధి శంకర్ సోమవారం ప్రకటించారు. అధ్యక్ష పదవి కోసం గంగాధర్ రావ్ పట్వారీ, ఉద్రత్య నారాయణ, ప్రధాన కార్యదర్శి పదవి కోసం గంగుల దేవిదాస్, బీర్కూర్ శంకర్, కోశాధికారి కోసం గుంత గంగాధర్, మాసుల శ్రీనివాస్, గమరపేట రవి, ఉపాధ్యక్ష పదవి కోసం పసులోటి గోపికిషన్, సూరం లింగం, గుమ్ముల సాయిరెడ్డి, ఉద్మీర్ సాయిలు, కార్యదర్శికి ఈరవు రం పోశెట్టి, నాగస్‌పల్లి మదుకర్, బండారి లింగారాం, కురుమ శంకర్, దాల్మల్క శంకర్, దండు సంగ్రాంలు బరిలో నిలిచారని తెలిపారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



వేల్పూర్/కమ్మర్‌పల్లి: వేల్పూర్ మండలంలోని జాన్కంపేట్ గ్రామంలో పలు బాధిత కుటుంబాలను సోమవారం బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి పరామర్శించారు. అలాగే కమ్మర్‌పల్లి మండలంలో పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు నాయకులు నాగధర్‌రెడ్డి, ఏనుగు గంగారెడ్డి, లింబారెడ్డి, పసుల ముత్తెన్న, నల్లరమేశ్, దొల్ల రాజేశ్వర్‌రెడ్డి, మోతె రాజేశ్వర్, సొడ రమేశ్, తలారి శేఖర్, రేగుంట దేవేందర్, స్వామి, నోముల నరేందర్, బాలేరావు రాజేశ్వర్, లింగారెడ్డి ఉన్నారు.

బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిని కలిసిన నేతలు



ఆర్మూర్‌టౌన్: తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపకుడు, రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్‌గౌడ్‌ను సోమవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో ఆర్మూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మోత్కూర్ లింగాగౌడ్ మార్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నరేందర్ గౌడ్‌తోపాటు రాష్ట్ర నాయకులు అబ్బగోని అశోక్‌గౌడ్, బిక్షపతిగౌడ్, ఎర్ర శ్రీహరిగౌడ్‌లను ఆయన సన్మానించారు. మోహన్‌దాస్, పుష్పకర్, వేముల ప్రకాష్, భోజాగౌడ్ పాల్గొన్నారు.

దుబాయ్‌లో నాళేశ్వర్‌వాసికి సన్మానం



నవీపేట: ఇండియన్ పీపుల్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో దుబాయ్‌లో ఆదివారం రాత్రి బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా నాళేశ్వర్ గ్రామానికి చెందిన దొనెల్లి చింటును ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి సన్మానించారు. దుబాయ్ వాసులకు తక్కువ ధరలకే సామగ్రిని ఇంటికి చేర్చడంలో చింటూ ప్రత్యేక చొరవ తీసుకున్నారని ఈసందర్భంగా పలువురు కొనియాడారు.



కౌల్పూర్‌లో కలశపూజ నిర్వహిస్తున్న అర్చకులు



రాంపూర్‌లో కుంకుమార్చన

దుర్గామాత నమోస్తుతే..



ఆర్మూర్‌లో చిన్నారులకు పూజలు నిర్వహిస్తున్న భక్తులు



బాగేపల్లిలో అన్నదానం నిర్వహిస్తున్న స్వాములు

సాక్షి నెట్‌వర్క్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం పలుచోట్ల అమ్మవారిని సరస్వతి దేవిగా, స్కంద మాతగా అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు గ్రామాల్లోని దేవి మండపాల వద్ద మహిళలు కుంకుమార్చనలు, దీపారాధన, కలశపూజలు నిర్వహించారు. అలాగే మండపాల నిర్వాహకులు అన్నదానాలు ఏర్పాటు చేశారు. ఆర్మూర్‌లోని మహాలక్ష్మి కాలనీలోగల దుర్గామాత మండపం వద్ద కౌమారి పూజ కార్యక్రమం నిర్వహించారు. దుర్గామాత తొమ్మిది అవతారాల్లో భాగంగా 9మంది చిన్నారులకు పట్టణానికి చెందిన సుమన్, తిరుమల దంపతులు నూతన వస్త్రాలను అందజేసి పంచామృతలతో పాదపూజ చేశారు.



నవీపేటలో సామూహిక కుంకుమార్చన నిర్వహిస్తున్న మహిళలు



కొత్తపల్లిలోని దుర్గామాత విగ్రహం



పోచంపాడ్ గ్రామంలో ఆకట్టుకుంటున్న దుర్గామాత మండపం

ఆధ్యాత్మికం..



- శివాలయంలో ప్రత్యేక పూజలు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్ధులగుట్టపై గల శివాలయంలో సోమవారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి నందీశ్వర మహారాజ్ సమక్షంలో స్వామి వారి ఉత్సవ విగ్రహాలకు ఆలయ పరిసర ప్రాంతాల్లో పల్లకీసేవ నిర్వహించారు. అనంతరం భక్తులు తీర్థప్రసాదాలతోపాటు అన్నప్రసాదం స్వీకరించారు. చేపూర్ గ్రామంలోని దుర్గామాత మాలధారులు చేపూర్ నుంచి జలాల్‌పూర్ వరకు అమ్మవారి పల్లకీ ఎత్తుకొని పాదయాత్రగా గుట్టపైకి వచ్చారు. దీంతో ఆలయ కమిటీ సభ్యులు వారికి ఘనంగా స్వాగతం పలికారు.



వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 –	బహిర్భూమి (తెలుగు) - 10.50, మిస్టర్ సెలెబ్రిటీ (తెలుగు) - 1.30 చిట్టిపొట్టి - 4.15 జోకర్ ఫోలి ఏ డేయస్ (ఇంగ్లీష్) - 7.15 సత్యం సుందరం - 10.30
స్క్రీన్-2 –	దేవర(తెలుగు)-11.00, 02.35, 6.10, 9.45
స్క్రీన్-3 –	కాళి (తెలుగు) - 11.05 జోకర్ ఫోలి ఏ డేయస్ (ఇంగ్లీష్) - 1.15, దక్షిణ (తెలుగు) - 4.30, దేవర - 7.00, రామ్‌నగర్ బన్నీ - 10.35
స్క్రీన్-4 –	స్వాగ్ (తెలుగు) - 12.00, 3.20, 6.40, 10.00

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	దేవర పార్ట్-1 - 12.55 4.10,
స్క్రీన్-2	దేవర పార్ట్-1 (తెలుగు)- 10.30 సత్యం సుందరం - 1.40 7.30 రామ్‌నగర్ బన్నీ -4.30 10.30
స్క్రీన్-3	స్వాగ్ (తెలుగు)- 10.25 1.30 7.30 10.30 దక్షిణ (తెలుగు)-4.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	దేవర పార్ట్-1 (తెలుగు)- 11.15 2.50 6.25 10.00
స్క్రీన్-2	స్వాగ్(తెలుగు)-12.25 7.00 జోకర్ ఫోలి ఏ డేయస్ (ఇంగ్లీష్)-3.45 సత్యం సుందరం(తెలుగు)-10.20
స్క్రీన్-3	జోకర్ ఫోలి ఏ డేయస్(ఇంగ్లీష్)-12.35 6.00 9.15 కాళి(తెలుగు)- 3.50
స్క్రీన్-4	బహిర్భూమి (తెలుగు)-11.05 మిస్టర్ సెలెబ్రిటీ (తెలుగు)-1.45 చిట్టిపొట్టి (తెలుగు)-4.30 దక్షిణ (తెలుగు)-7.30 రామ్‌నగర్ బన్నీ (తెలుగు)-10.00
లలితామహల్	దేవర పార్ట్-1(తెలుగు)
దేవి	స్వాగ్ (తెలుగు)
నటరాజ్	సత్యం సుందరం (తెలుగు)
విజయ్	దేవర పార్ట్-1(తెలుగు)

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	78,400	వెండి (కిలో)	94,500
22 క్యారెట్స్	72,335		

– నిజామాబాద్ బిజినెస్